# మన బలగం

సామాన్యుడి ఆయుధం | తెలుగు దినపత్రిక

4-4-2025 | శుక్రవారం | పేజీలు 4 | www.manabalagam.com


## కొండగట్టు రోడ్డులో బారికేడ్లు ఏర్పాటు చేయండి



మల్యాల, ఏప్రిల్ 3 (మన బలగం): రానున్న శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనార్థం వేలాది మంది భక్తులు కాలినడకన ప్రయాణించే అవకాశం ఉంది. భక్తుల రక్షణ కోసం రహదారి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లతకు వినతిపత్రం అందించారు. గత అనుభవాలను ప్రస్తావిస్తూ, గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి ఆధ్వర్యంలో భక్తుల భద్రత దృష్ట్యా రహదారి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయాన్ని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ఈసారి కూడా భక్తుల రక్షణ కోసం కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రహదారిపై నడిచే భక్తులు వాహనాల సంచారం వల్ల ప్రమాదానికి గురికాకుండా ఉండేందుకు ఈ ఏర్పాట్లు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ బీఎస్ లత, భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి అరవింద్, మల్యాల మండల అధ్యక్షులు సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన మధు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (మన బలగం): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం రైతన్న సాయిధ పోరాటాన్ని కొనసాగించి రజాకర్లను గడగడలాడించిన వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ పరిపాలిస్తున్న దుండగల నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అన్నారు. ఆయన స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు చేసి స్వేచ్ఛ స్వతంతాన్ని సంపాదించిన గొప్ప పులిబిడ్డ అన్నారు. దొడ్డి కొమురయ్య ఆయన చేసిన పోరాటం వలన ఈరోజు రైతంగం భూమి మీద హక్కులు గాని పంట మీద హక్కులు గాని, పశువుల మీద హక్కులు గాని, నీటిమీద హక్కులు గాని కల్పించబడ్డాయని అన్నారు. గొప్ప నాయకుడు దొడ్డి కొమురయ్య యాదవ్ ఆయన యొక్క ఆశయాలను మనమందరం అనుసరించిన వలసిన అవసరం ఉంది. నేటి యువతకు ఆయన ఒక మార్గదర్శకం అని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాట ఫలితం ఈనాడు తెలంగాణ ప్రజలందరూ స్వేచ్ఛ స్వతంత్రంగా ఉంటున్నారు ఆయన యొక్క పోరాటం తెలంగాణ ఉద్యమానికి కూడా ఎంతో దోహదపడటం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు మెండె శ్రీనివాస్ యాదవ్, చెట్పల్లి బాలయ్య, మేడిపల్లి రవీందర్, సూడిద రాజేందర్, నాయకులు చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, మల్లారెడ్డి, బండారి బాల్ రెడ్డి, గంగయ్య, రాజు నాయక్, సతీష్, రవి, రాజయ్య, మూర్తి వెంకటేష్, ఎల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో

# పేదలకు సన్నబియ్యం

### బోయినిపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (మన బలగం): రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని, పేద ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ ఈ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలి అనే విషయం ఆలోచించలేదని, ఈ సన్నబియ్యం సామాన్య ప్రజలకు కూడా అందించాలి, సామాన్యులు ఆరోగ్యంగా, ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో బ్రతకాలని ఆలోచించి, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో ప్రజా ప్రభుత్వ హయాంలో ఉగాది రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం కొలువుదీరిందని, దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి సగటున 500 నుండి 1000 రూపాయల వరకు కరెంట్ బిల్లు కట్టేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం ఫ్రీ కరెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు. 500 వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది మాత్రమే అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం పోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమియా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయోగపడుతుంది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారుల మీద బాధ్యత పెరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అక్రమ రవాణా ఎవరైనా చేస్తే వాటిని పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతులమీదుగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అధైర్యపడకండి..ఆదుకుంటాం**

బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య – పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బీరువాలో దాచుకున్న నగదుతో పాటు ఆభరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయని తమ గోడును బాధితులు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు వివరించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు.

## జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (మన బలగం): జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట ప్రవీణ్ లు జిల్లా పర్యటనకు రాగా,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు ఉన్నారు.









శుక్రవారం,
4-4-2025

MANA BALAGAM

మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఘనంగా వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం

**కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు**



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (మన బలగం): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులుగా నేత్ర పర్వాంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు అర్చన, నిషా చూర్ణోత్సవం, బలిహరణం, ఆవాహనం, బలిహరణం, స్వామి వారి ఎదుర్కోల్లు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలాగే శుక్రవారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి  కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రఘురామ శర్మ, నరహరి శర్మ, రవీందర్ శర్మ, రాము శర్మ, బుగ్గ శ్రీనివాస్ శర్మ, బుగ్గ ఆంజనేయులు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ జవానుకు ఘన సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (మన బలగం): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ జవాన్ పంతంగి రవికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖా అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామానికి చెందిన పంతంగి రవి కుమార్ దేశ సేవలో 20 సంవత్సరాలు సేవలందించి ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి యువకుడు తాను సైతం దేశ సేవలో పాల్గొనాలని దీనికి రవిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చందుపట్ల లక్ష్మారెడ్డి, మంతుర్తి శ్రీనివాస్, ఉడుగుల యాదగిరి, బొమ్మాడి స్వామి, వంగల రాజు, నంది నరేష్, దాసరి గణేష్, కృష్ణ హరి, మానుక కుమార్, శ్రీశైలం, కిరణ్ నాయక్, మధు, సాగర్, దేవయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు యువ వికాస రుణాలు



**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
రాజీవ్ యువ వికాసంపై బ్యాంకర్లతో
సన్నాహక సమావేశం**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (మన బలగం): యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసంపై  బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,  రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన, తుది ఆమోదం సమయంలో  బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రినింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో  సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో  రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.  ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని, నిర్దేశించుకున్న లక్ష్యాలను  సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



# రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ

మల్యాల, ఏప్రిల్ 3 (మన బలగం): మల్యాల మండలంలోని బల్వంతాపూర్ గ్రామంలో గురువారం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్ గడికొప్పుల రమేష్, మాజీ జడ్పీటీసీ దారం ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడికొప్పుల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్, బొద్దుల లక్ష్మీనారాయణ, తైదల గణేష్, విరబత్తిని ప్రసాద్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నేరేల్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ**

మల్యాల, ఏప్రిల్ 3 (మన బలగం): మల్యాల వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మల్యాల మండలం కొండగట్టులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమములో ముత్యంపేట్ మాజీ సర్పంచ్ బత్తిని  శ్రీనివాస్ గౌడ్, మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, అల్లూరి రాజశ్వర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కొలకని మారుతి, పొన్నం సాయి గౌడ్, కొల రాజేశం గౌడ్, గుర్రం మల్లేశం, పులి అంజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



# వీర్నాపల్లిలో బీసీ సంక్షేమ సంఘం సమావేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోజాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు మండల అధ్యక్షులు పరామల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాతూ బీసీలకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, మరియు బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 42 శాతం బిల్లు కేంద్రం ఆమోదం తెలుపలని కోరారు.  కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారులు దేశారాజు సత్తయ్య, అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్ వనపల్లి గొల్ల రాములు గర్జనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం ఉపాధ్యక్షులు ఎలగందుల చిరంజీవి అడవి పదిర గ్రామ శాఖ అధ్యక్షులు బాజిగారి రాజు మెరుగు మహేష్ వీర్నపల్లి మండల కోశాధికారి దేశరాజ్ తిరుపతి కార్యదర్శి మహేందర్ గౌడ్ కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం తౌటు మహేష్ దేశరాజు నరేందర్ పిట్ల కాజు బాబు మండల ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్ జక్కుల శ్రీకాంత్ మోహన్ దేశరాజు దేవయ్య తదితరులు బిసి నాయకులు పాల్గొనడం జరిగింది.




# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెగడపెల్లి, ఏప్రిల్ 3 (మన బలగం): పెగడపెల్లి మండలం నంచర్ల నుంచి దేవికొండ మీదుగా ల్యాగలమర్రి వరకు గురువారం నిర్వహించిన 'జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్' పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ అణచివేత ధోరణి, కుటిల బుద్ధి బయటపడిందన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే మోడీ ప్రధానమంత్రి కుర్చీలో, అమిత్ షా  హోం శాఖ కుర్చీలో కూర్చున్నారన్న విషయం మర్చిపోవద్దని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా, విప్ హోదాలో కొనసాగుతున్నానంటే దానికి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని తెలిపారు. అమిత్ షాపై చర్యలు తీసుకొని, మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేంత వరకు పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (మన బలగం): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా  పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.